# COMMUNIST PARTY OF INDIA (MARXIST)
# ANDHRA PRADESH COMMITTEE

H.No. 27-28-12, CPI(M) State Committee Office
Yamalavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com


**విజయవాడ,**
**తేదీ : 4 ఫిబ్రవరి, 2018.**

**శ్రీయుత నారా చంద్రబాబునాయుడు గారికి,**
గౌరవ ముఖ్యమంత్రి,
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము,
అమరావతి.

**ప్రచురణార్థం:** సిపిఐ(యం) రాష్ట్ర కార్యదర్శి పెనుమల్లి మధు ముఖ్యమంత్రికి వ్రాసిన లేఖను ప్రచురణార్థం పంపుతున్నాం. **– జె.ప్రభాకర్,** ఆఫీస్ కార్యదర్శి

ఆర్యా!

**విషయం : 2018–19 సంవత్సరానికి విద్యుత్ సబ్సిడీ ఎంత ఇచ్చేదీ స్పష్టం చేయాలని, వ్యవసాయానికి ఉచిత విద్యుత్ కనీసం 9 గంటలపాటు ఇవ్వాలని కోరుతూ....**

రానున్న ఆర్థిక సంవత్సరం (2018–19)లో విద్యుత్ సబ్సిడీ ఎంత చెల్లించేది ప్రభుత్వం స్పష్టం చేయాలని కోరుతున్నాం. సోమవారం నుండి రాష్ట్ర విద్యుత్ నియంత్రణా మండలి (ఎపిఈఆర్‌సి) పబ్లిక్ హియరింగ్ ప్రారంభిస్తున్నందున ఈ విషయం ముందుగానే చెప్పడం అవసరం. వ్యవసాయానికి కనీసం 9గంటలపాటు నిరంతరాయంగా ఉచిత విద్యుత్ అందించాలని కోరుతున్నాము.

రానున్న ఆర్థిక సంవత్సరంలో మిగులు విద్యుత్ ఉంటుందని, ఛార్జీలు పెంచబోమని మీతో సహా అనేకమంది ప్రభుత్వ పెద్దలు ప్రకటిస్తున్నారు. కానీ డిస్కాములు ఏపిఈఆర్‌సికి సమర్పించిన ఎఆర్ఆర్‌లలో వచ్చే ఏడాది రూ.7,982 కోట్లు లోటు చూపించారు. దాని భర్తీకి మార్గమేమిటో చెప్పలేదని మేము అభ్యంతరం తెలపగా "ఏపిఈఆర్‌సి నిర్ధారించిన టారిఫ్‌ను బట్టి అవసరమైన సబ్సిడీ మొత్తాన్ని రాష్ట్ర ప్రభుత్వం డిస్కాములకు అందజేస్తుందని తాము ఆశిస్తున్నట్లు (ఎక్స్‌పెక్ట్)" తమ సమాధానంలో (డి.నెం.367/18, తేది.31.01.2018) ఈపిడిసిఎల్ పేర్కొంది. ఛార్జీల పెంపుదల ఉండబోదని మీరు పదే పదే చెబుతున్నారు కనుక 2018–19 ఆర్థిక సంవత్సరంలో డిస్కాములకు వచ్చే లోటు మొత్తాన్నీ రాష్ట్ర ప్రభుత్వమే భర్తీ చేస్తుందని ఏపిఈఆర్‌సికి వ్రాతమూలకంగా తెలియజేస్తేనే ఆ విషయాన్ని ప్రజలు నమ్మగలరు. లేదా విద్యుత్ సబ్సిడీకి సంబంధించి ప్రభుత్వ వైఖరినైనా స్పష్టం చేయాలి. అలా కాకపోతే 2019 తరువాత ట్రూఅప్ ఛార్జీల పేరిట ప్రజలపై భారాలు వేసే ప్రమాదముంది.

వ్యవసాయానికి 9 గంటలపాటు ఉచిత విద్యుత్ ఇస్తామని 2014 ఎన్నికల ప్రణాళికలో పేర్కొన్న మీరు అధికారానికి వచ్చి నాలుగేళ్ళు అవుతున్నా అమలు చేయలేదు. ఇప్పుడయినా కనీసం ఎన్నికల ప్రణాళిక హామీ మేరకు 9గంటల ఉచిత విద్యుత్ సరఫరాపై స్పష్టమైన ప్రకటన చేయాలని, పంటలను కాపాడడానికి అవసరమైతే అంతకన్నా ఎక్కువ సమయం కూడా సరఫరా చేసేందుకు సన్నద్ధత ప్రకటించాలని కోరుతున్నాం.

అభివందనములతో...

**(పెనుమల్లి మధు)**
రాష్ట్ర కార్యదర్శి